అందరు కోరుకొనునది
అశోకా
సుగంధ వక్కపొడి

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 274

విజయవాడ, శుక్రవారం 6-1-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

కె.వీ.ఆర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

దేశవ్యాప్తంగా ఎస్.జి.వోలు, ఉపాధ్యాయులచే పని నిలుపుదల

హైదరాబాదు సచివాలయం సహా రాష్ట్రంలో వెయ్యిచోట్ల ప్రభుత్వ ఆఫీసులలో కార్యకలాపాలస్థంభన

మధ్యప్రదేశ్‌లో సామూహికంగా ఉద్యోగుల సెలవు : కేరళలో పికెటింగ్ అరెస్టులు

హైదరాబాద్, జనవరి 5 :

కేంద్ర ఉద్యోగులతో సమానంగా కరువు భత్యం పెంచనందుకు నిరసనగా దేశవ్యాప్తంగా నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఇవాళ 'పని మానివేత' నిర్ణయాన్ని అమలు జరిపారు.

ఆంధ్ర రాజధాని నగరంలోనూ, రాష్ట్రమంతటా కూడా ప్రభుత్వ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు దాదాపు అందరు ఈవేళ పని నిలుపుదల చేశారు.

సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టీలలో సంతకం చేసి బయటకు వచ్చేశారు. అధికారులు మటుకు వూరికే కుర్చీలలో కూర్చోవలసి వచ్చింది. బంట్రోతులుకూడా సచివాలయంలోని వచ్చిక మైదానాలలో కూర్చుని ఎత్తికిలు పడువుకుంటున్నారు.

రాజధానినగరంలోని శాఖాధిపతుల కార్యాలయాలన్నిటిలోనుకూడాదాదాపు పని నిలిచిపోయింది. ఉపాధ్యాయులు రాష్ట్రమంతటా బడులకు కూడా జరగలేదు. 4500 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యా శాఖాధికారికి తమ సెలవు పెట్టగా, ఆయన సెలవు విరాకరించారు. అయినా వారు బడులకు పోజరు కలేదు.

రెవిన్యూ బోర్డు, అడవుల కన్సర్వేటర్ కార్యాలయాలలో పై ఉద్యోగులుతప్ప, క్రింద ఉద్యోగులు ఎవ్వరూ రాలేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

సచివాలయంలోకూడా హాజరుపుస్తకం దాచి, పని నిలుపుదల చేస్తామని చెప్పి, బయటకు వెళ్లిపోయారని ప్రభుత్వ ప్రతినిధు తెలియజేశారు.

విజయవాడ, కడప కలెక్టర్లతో తాము మాట్లాడామనీ, జిల్లాలలోకూడా పరిస్థితి దాదాపు ఇలాగే ఉందనీ, మిగతా జిల్లాలనుంచి ఇంకా నివేదికలు రావలసి ఉన్నాయనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రతినిధి ఇంకా ఇలా చెప్పారు: రాజధానిలో చాలా కార్యాలయాలలో సిబ్బంది రాలేదు. వైద్యశాఖ డైరెక్టరు కార్యాలయంలో అంకుడుగుర్రు, మార్కెటింగ్ కార్యాలయంలో 15 మంది, విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయములో 22 మంది హాజరయ్యారు. ప్రజారోగ్య శాఖ డైరెక్టరు కార్యాలయంలో చాలా మంది రాలేదు. చాలా కార్యాలయాలలో పరిస్థితి ఇలాగే ఉంది.

రాజధానినగరంలోని సచివాలయం, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు చూచినట్లయితే ఆంధ్ర పత్రిక (ప్రతినిధి సర్వత్రా పని స్థంభించిపోయినట్లుగా చూచారు. సచివాలయంముందు ఇతర కార్యాలయాలముందు, పోలీసు బందోబస్తు బాగా జరిగింది. ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలముందు నిలబడి ఉన్నారు. సచివాలయంలో కొందరు పింగ్ పాంగ్ ఆడుకుంటున్నారు. సిబ్బంది కొందరు వెళ్లదానంలోనూ, కొందరు బయటకూడా జట్లు జట్లుగా సాయంత్రంవరకు నిలబడి ఉన్నారు.

ఇప్పుడు ప్రభుత్వం యిస్తున్న అధిక ధరల సహాయంలో తాత్కాలికంగా 25 శాతం పెంచినట్లయితే పది కోట్ల రూపాయలు ప్రభుత్వ కోశాగారానికి అదనంగా ఖర్చు అవుతుందని అభ్యుదయ కార్యాలను అప్పు చేస్తే కాని యిది సాధ్యం కాదని, ఉద్యోగులు అంటే ప్రభుత్వానికి సానుభూతి ఉన్నదని, చేయగలిగినంత గరిష్ఠ సహాయం, చేయామనే ప్రభుత్వం చూస్తాందని,కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం చేయమంటే వారు కాదన్నారని ప్రభుత్వ ప్రతినిధి తెలియ జేశారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు. "ప్రభుత్వానికి ఆదాయం రూ 174 కోట్లు.

మిగతా 3 వ పేజీలో,

మరో ఎలక్ట్రానిక్స్ పరిశోధనా విభాగం

మంత్రి శ్రీ థామస్ వెల్లడి

('ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 5 రక్షణశాఖకు సంబంధించిన మరొక ఎలక్ట్రానిక్ పరిశోధనా విభాగాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో కలదని కేంద్ర రక్షణోత్పత్తి శాఖామంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నే డిర్కడ వెల్లడించారు.

చంద్రాయన గుట్టవద్ద రక్షణ శాఖకు సంబంధించిన రాడార్ కార్యకలాపాలు జరిపే రెండవ ఎలక్ట్రానిక్స్‌పరిశోధనా సంస్థ భవనానికి (9.6 అదనపు ఎత్తుగల రాడార్ టవర్‌కు శ్రీథామస్ నేటి సాయంత్రం శంకుస్థాపనచేస్తూ, మాట్లాడుతున్నప్పుడు రక్షణ సరంజామా తిర్చేందుకుగాను దేశంలో సత్వరంగా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిని పెంపొందించవలసిన ఆవశ్యకతను గురించి నొక్కాన్నారు. నేటి ఆధునిక సైనిక దళానికి ఎలక్ట్రానిక్స్ "వాటి కేంద్రం వంటివని, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థపైనా సైనికుడు తన శక్తి సామర్థ్యాలు విస్తరించుకోవలసి వున్నదనిఆయన అన్నారు.

రేడియో రిసీవర్లు, రేడియోలైన్ కమ్యూనికేషన్ పరికరాలు, అన్ని ఎలక్ట్రానిక్ పరికరాలు, చిన్న పరిణామంలో రాడార్ పరికరాల ఉత్పత్తి ద్వారా ఈ రంగంలో ఇక్కడే వాంది ఏర్పడినదని ఆయన అనారు.



రోజూ ఉద్యోగులతోనూ, ఉద్యోగులతో పనివుండిపోయే పౌరులతోనూ కళకళలాడే విజయవాడ సబ్ కలెక్టర్ ఆఫీసు 5 వ తేదీ. ఎస్. జి. వోల 'పని నిలిపివేత' మూలంగా నిశ్శబ్దంగా, నిర్మానుష్యంగా ఉన్న దృశ్యం.

పాట్నాలో పోలీసు కాల్పులు: 8మంది మృతి: 25మందికిగాయాలు

బస్సుడిపో, ఖాదీభవన్‌ల దగ్ధం

పాట్నా, జనవరి 5 :

బంకీపూర్ రాజ్య ట్రాన్స్‌పోర్ట్ బస్సుడిపో (తూర్పు పాట్నా) వద్ద దౌర్జన్య చర్యలకు దిగిన మూకలపై పోలీసులు నేడు కాల్పులు జరపగా 8 మంది మరణించారు. 25 మంది గాయపడ్డారు.

గాంధి పెద్దదానానికి ఉత్తరంగా వున్న పాత పోలీసు లైన్లపై గుంపులు దాడి చేయబోతున్న తరుణంలో పోలీసులు కాల్పులు జరిపారు.

గుంపులు అంతకుముందు రాజ్యా ట్రాన్స్‌పోర్టు బస్సు డిపోకు నిప్పు అంటించారు.

పాట్నా జిల్లాలోని బీహార్ షరీఫ్‌లోని బస్సు డిపోపై దాడి చేసిన పవర్జన్యపూరితులయిన విద్యార్థులపై పోలీసులు నేడు ఏడుసార్లు కాల్పులు జరిపారని ఇక్కడకు తెలియవచ్చింది. ఇద్దరు వ్యక్తులు దీనివల్ల గాయపడ్డారు.

అల్లరి మూకలు బస్సు డిపోపైన, పోలీసు స్టేషన్‌పైన దాడి జరిపి ఆస్తి నష్టం కలుగజేశారు. టెలిఫోన్ తీగలను త్రెంచివేశారు.

ఖాదీ భవన్‌కు నిప్పు

పాట్నాలోని బీహార్ రాష్ట్ర ఖాదీగ్రామ్ ఉద్యోగ్‌భవన్‌కు అల్లరిమూకలు నిప్పుపెట్టడంతో నగరంలోని 80 మంది ఉద్యోగులు ప్రక్కవాలగుండా తప్పించుకొన్నారు.

భవన్ ప్రధాన కార్యనిర్వాహణాధికారిని గుంపు కొట్టారు.

చవాన్‌తో గోరక్షణ సమితి చర్చలు విఫలం

న్యూఢిల్లీ, జనవరి 5 :

గోవధ నిషేధ సమస్యపై హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్, సర్వదళీయ గోరక్షణ సమితి ప్రతినిధుల మధ్య నిన్న రాత్రి రెండవసారి జరిగిన చర్చలు విఫలమయ్యాయి.

స్వామి పరమానంద్, శ్రీ వి. పి శర్మ సమితి ప్రతినిధులుగా ఈ చర్చలలో పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, గోరక్షాసమితి ప్రతినిధులతో ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటుచెయ్యడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నది. అయితే గోవధను నిషేధించవలసిన ఆవశ్యకతను ప్రభుత్వం "సూత్రప్రాయంగా" ముందు అంగీకరించాలని సమితి పట్టుబడ్డ

(మిగతా 3 వ పేజీలో)



బీహార్‌లో 90 శాతం ఉద్యోగుల మూకుమ్మడి సెలవు

పాట్నా, జనవరి 5 : కరువుభత్యాన్ని, పెంచాలన్న కోర్కెను సాధించడం కోసం అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య యిచ్చిన పిలుపును పురస్కరించుకొని బీహార్‌లో వాల్గన తరగతి ఉద్యోగులలో సుమారు 90 శాతం మంది ఎస్. జి. వోలు నేడు మూకుమ్మడి సెలవు పెట్టి "పని నిలుపుదల ఉద్యమం"లో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మద్రాసు పయనం

హైదరాబాద్, జనవరి 5 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ వేళ మధ్యాహ్నం విమానంలో మద్రాసు వెళ్ళారు.

వారు రాయలసీమలోని అనంతపురం జిల్లాలో నిర్వహించి ఎల్లండి ఉదయానికి కర్నూలు మీదుగా హైదరాబాద్ చేరుతారు.

విజయవాడలో ప్రభుత్వ కచ్చేరీలు సర్వానుష్యం

ఎస్.జి.వోల పని నిలుపుదల ఫలితం : పరుగుండ పాఠశాలలుకూడా మూసివేత

విజయవాడ, జనవరి 5 : ఈరోజు యిక్కడ నాన్‌గజిటెడ్ ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెచేసిన ఫలితంగా వారుచేసే కొన్ని విధులు గజిటెడ్ అధికారులే చేసుకోవాల్సి వచ్చింది.

ప్రభుత్వ అతిథిగృహంలో అక్కడి విధులను వాణిజ్య, పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు నెరవేరుస్తున్నారు. కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు యీరోజు అక్కడ మకాం చేస్తున్నారు.

విజయవాడ పట్టణానికి వాలుగువైపులా వున్న చెక్‌పోస్టులలో ఎస్. జి. జి.ఓలు నిర్వహించే విధులను గజిటెడ్ అధికారులైన ఎ.సి.టి.ఓలు నిర్వహిస్తున్నారు. అయితే వారు లాంచనంగా మాత్రమే ఆ విధులను నిర్వహిస్తున్నట్లు కనిపిస్తోంది. సుమారు 10మంది సిబ్బంది పనిచేసే చెక్‌పోస్టులో ఒక అధికారి విధులను నిర్వహించటం సాధ్యంకానిపని అని అధికారులు చెపుతున్నారు. అందువల్ల వారు చెక్‌పోస్టులోని రికార్డులను భద్రం చేసుకుంటూ రక్షణ యిస్తున్నారుతప్ప చెకింగ్ పనులను ఏమీ చేస్తున్నట్లు కనిపించదు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

ఈరోజు పట్టణమంతటా సమ్మె అత్యంత జయప్రదంగా జరిగింది. ప్రశాంతంగానే జరిగిందని కూడా చెప్పాలి. ఒక్క సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంవద్ద మాత్రం సబ్‌రిజిస్ట్రారును అటకాయించారు. ఆ సమయంలో ఒక ప్రెస్ ఫోటోగ్రాఫర్ ఫోటో తీయబోయాన్ని కూడా మొదట్లో అటకాయించారు. సబ్‌రిజిస్ట్రార్ సమ్మె సెలవుపోరం సంతకం పెట్టబోనని నిరాకరించినట్లు, చివరకు ప్రదర్శకుల వత్తిడికి లొంగి సంతకం పెట్టాల్సి వచ్చినట్లు చెప్పబడుతోంది.

ప్రభుత్వ కార్యాలయాలన్ని యీరోజు నిర్మానుష్యంగా వున్నాయి. కొన్నిచోట్ల రాత్రి మూసిన తలుపులు తెరవనేలేదు. కొన్నిచోట్ల ఉదయం తెరిచి మళ్లీ మూయబడ్డాయి. మరి కొన్నిచోట్ల తెరిచివున్నా కుర్చీలన్నీ ఖాళీగా వున్నాయి.

ముసాయిదా, పబ్లిక్ కోర్టులలో ముసాయిదాలు, పబ్లిక్‌డిమాండ్లు, న్యాయవాదులు, వాది ప్రతివాదులు, సాక్షులు హాజరయినారుగాని, కోర్టు వ్యవహారం నడిచేందుకు అవసరమైన సిబ్బందిబ్బందంలేదు. అందువల్ల కొన్ని కోర్టులు మూసివేసి వున్నాయి. కొన్ని తెరిచివున్నా న్యాయస్థానాన్ని అధికారులు అధిష్ఠించలేదు. ఒక కోర్టులో మాత్రం ఒక అధికారి న్యాయస్థానం పూర్తికే అధిష్ఠించి ఆ దర్జా కొంతసేపు అనుభవించారని తెలుస్తోంది.

కాని విధులు నిర్వహించకపోయారు.

ప్రభుత్వ పాల సరఫరా

ఈరోజు సమ్మెవలితంగా ప్రజలకు అంతగా యిబ్బంది లేదు. చెక్‌పోస్టులవద్ద దొంగదారాకు స్వేచ్ఛాధికారం లభించింది. ప్రభుత్వ పాలసరఫరా పథకంలోని ఆధారపడిన వారు మాత్రం ప్రొద్దున్నే పెద్దలకు కాఫీ, పిల్లలకు చంటిపిల్లలకు పాలకు యిబ్బంది పడ్డారు.

ఈ పథకంక్రింద విజయవాడకు పాలు తెచ్చే పాయ్యాను గన్నవరంవద్ద ఆపివేయబడిన తని తెలుస్తోంది. హైదరాబాద్‌నుంచి పాల వ్యాయాను కూడా ఆపివేయాలని మొదట్లో సంకల్పించబడిందిగాని, తరువాత విరమించ

(మిగతా 4 వ పేజీలో,

మరో ఏడు లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు ప్రకటన

మద్రాసు, జనవరి 5

ఆంధ్రప్రదేశ్ నుంచి మరి ఆయిదు లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ప్రకటించారు.

విశాఖపట్నం నియోజక వర్గానికి శ్రీ ముమ్మరాజు వెంకటరావు, ఏలూరుకు శ్రీసూర్య నారాయణ, రాజంపేటకు శ్రీ పి. పార్థసారథి, నిజామాబాద్‌కు శ్రీ గంగారెడ్డి, నెల్లూరుకు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డిని నియమించారు.

దీనితో ఒక్క చిత్తూరు తప్ప ఆంధ్రప్రదేశ్ నుంచి మిగతా లోక్ సభ స్థానాలన్నింటికి కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు ప్రకటించబడినవి.

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు శాసన సభా నియోజక వర్గాల నుంచి పోటీ చేసే పార్టీ అభ్యర్థులను కూడా శ్రీ కామరాజ్ ప్రకటించారు.

నరసన్నపేట శాసన సభ నియోజకవర్గం నుంచి శ్రీ వెంకటవ్వనాయుడు, పరిశ్చంద్రపురం నుంచి పరోజమ్మ, గద్వాల్ నుంచి శ్రీ డి. కె. సత్యారెడ్డి పార్టీ అభ్యర్థులుగా నిర్ణయించ బడ్డారు.

నేడిక్కడకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజును కలుసుకున్న అనంతరం ఈ అభ్యర్థుల పేర్లు ప్రకటించబడినవి.

—:o:—

"బ్రహ్మాండమైన సహకారం"

శ్రీ శ్రీరాములు ప్రకటన

హైదరాబాద్, జనవరి 5—తాము ఇచ్చిన పిలుపుకు తెలంగాణాలో సహా అన్ని జిల్లాలలోను 'బ్రహ్మాండమైన' ఆదరణ లభించిందని సంయుక్త కార్యాచరణ సంఘానికి నాయకులు శ్రీ ఎ. శ్రీరాములు నేడిక్కడ ప్రకటించారు. మొదట "పెద్దపులి" సమ్మె మాత్రమే చేస్తామన్న సచివాలయం సిబ్బంది కూడా తమ మనస్సు మార్చుకొని "పని నిలుపుదల" ఉద్యమంలో పాల్గొన్నారని, వారిలో పెక్కుమంది రిజిస్టర్‌లో సంతకాలుచేసి బయటకు వచ్చి వేశారని ఆయన తెలిపారు.

ఎస్.జి.వోల సమస్య "మూలవేతనంపై నే"

హైదరాబాద్, జనవరి 5 –మూల వేతనాలలో మాత్రమే 25 శాతాన్ని పెంచాలని మేము కోరుతున్నాం. ఈ 25 శాతం సంప్రతింపుల ద్వారా పరిష్కరించడానికి సాధ్యమే" మని శ్రీ ఎ. శ్రీరాములు ఇక్కడకు ఇంటర్వ్యూలో చెప్పారు.

అయితే సంప్రతింపుల సమయంలో తమ సంస్థ ఈ విషయాన్ని ప్రభుత్వం ముందు ప్రస్తావిస్తుందన్నారు.

ఏజెంట్లు/స్టాకిస్టులు కావలెను
మావద్దగల (నాన్-కింగ్‌టోల్డ్, నాన్ పూల్డ్) • సూపర్ సల్ఫేట్ మిశ్రమ ఎరువులు • కంపోస్టు ఎరువులు • గానుక పిండి భారీయెత్తుంకొని, స్టాకు చేసి, విక్రయించుటకు ఏజెంట్లు కావలెను వివరములకు వ్రాయండి :
భారత్ కిసాన్ సప్లయిస్,
5, జి ఎస్. చెట్టి రోడ్, టి నగర్, మద్రాసు-17.

సంక్రాంతికి 10% స్పెషల్ రిబేటు
అన్ని రకాల 'కోప-ఫాబ్రిక్స్'
చేనత వస్త్రాలపై
ఆంధ్రప్రదేశ్‌లోనూ, భారత రాష్ట్రాలలోనూ ... ప్రముఖులలోనూ ఈ సంస్థానికి ... ఉన్నది. ... చేనత బజారుశాఖలలో ప్రస్తుతం అమలులోవున్నవి ...
1-1-67 నుండి 15-1-67 వరకు
రూ 1కి 10 పైసలు రిబేటు
కోప-ఫాబ్రిక్స్ విరివిగా కొని ఆదా చేయండి
ఆంధ్ర చేనత సహకార సంఘం లిమిటెడ్-విజయవాడ-2

పెద్దలారయి బంధమాము, పెద్దగనున్నది మాకు
పొరవయినుబాలాపిల్లా, పొడలాగే వుంటది!
వాహినీ వారి
రంగులరాట్నం
నిర్మాత-దర్శకుడు బి.యన్.రెడ్డి
రేపే విడుదల!
విజయ లక్ష్మి

బ్రాన్ సిస్టర్స్

పెంకు రు. 30/- నుంచి తెల్లపెంకు రు.32 వెనక "నేషనల్" పోర్టబుల్ 3వ్వాల్ అల్ వరల్డ్ బ్రూనెస్టర్ పంపబడి. దీని పనులన్నిట్టి ప్లాస్టిక్ పేస్టు కొనాడాలదగినవి నేడే మీ ఆర్డరు పంపండి. Jayson Agencies Ajmeri Gate, Delhi

వ్యాపారము

రు. 110/—నిలువగల నేషనల్ బ్రాన్సిస్టర్ విక్రయించి వెంకట రు. 500/-సంపాదించండి. షరతులకు వలియ సమాన బ్రాన్సిస్టర్ వ్రాయండి. Verma & Co. (A P.M) P. B. 1222, Delhi—6.

కనబడుటలేదు

14 సం. ల వయస్సు, చామనఛాయ బొద్దుగా దొడ్డి కళ్లుగల పసంగకు బార్ అనే బాలుడు. మాటలంరాదు. అన్ను, అయ్యలను కొట్టినట్లు మాట్లాడుతాడు. ఆచూకీ చెప్పి, లేక నీలుచు కొని వచ్చిన బహుమానమియ్యబడును. కడపంట ఆంజనేయులు, కలికిరి. (చిత్తూరుజిల్లా)

శావలెను

1. యుక్తపెల్లర్లు పని చక్కగా తెలిసిన అనుభవమున్నదగిన ఫిట్టరు లేక ట్రయిలరు కావలెను. క్రమింగు పట్కు బాగా తెలిసియుండవలెను. 2. ఒక అనుభవస్తుడైన వెల్డరు. ఎలక్ట్రిక్ సురియాగ్యాసువెల్డింగు తెలిసియుండవలెను. 3. ఒక అనుభవస్తుడైన టర్నరు. తమ అనుభవము, కావలిసిన జీతం, సర్టిఫికేటులతో ఈ క్రింది అడ్రసుకు వ్రాయవలయును పాట్సు వెం. 77, C/O అంధ్రపత్రిక, వెం 7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

శావలెను

అగ్రికల్చర్ డిపార్టుమెంటులో ఫీల్డుమెన్‌లు గను, అగ్రికల్చర్ ఇన్‌స్ట్రక్టర్లుగను, క్రాప్ ఇన్‌స్ట్రక్టర్లుగను, మేస్త్రీలుగను పనిచేసి వెలకు 150 నుండి 200 రు. వరకు సంపాదించుటకు ఇష్టపడుచుండే నిమిత్తము (ఆంధ్ర సదరాము గవర్నమెంటు లోయర్ గ్రేడ్ టెక్నికల్ సర్టిఫికేట్లకు) IIIrd ఫారమ్సు, IV, V, S S L C. మరియు మెట్రిక్యులేషన్ వ్యాసు లేక సెంబుల్ అయినవారు చేరవచ్చును. కోర్సు 5 నెలలు మాత్రము. అక్టోబరు S S L C లేదు మెట్రిక్యులేషన్ విద్యార్థులకు నుంచి అవకాశము. 1966 పరీక్షలలో 100% ఉత్తీర్ణులైనారు. తరగతులు తేది 5—1—67 నుండి ప్రారంభమగును. పూర్తి వివరములకు, అప్లికేషన్ ఫారమునకు రు 3—50 M.O చేయవలెను. వివరములకు: (1) కడప్పండింటు, శ్రీ వెంకటేశ్వరక లేక అగ్రికల్చర్, తిరుపతివారి వీధి, మెట్రాసు. (2) కనిపాండెంటు, శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్, 12/7, యూనిక వీధి, తిరుపతి.

పరిమితి మించి బంగారం కిలవారు

ప్రభుత్వానికి తెల్పడానికి గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జనవరి 5 : బంగారపు వస్తువులు, ఆభరణాలు మొదలైనవాటిని ప్రజలు ఆమోదించిన పరిమితులకన్నా ఎక్కువ పరిమాణంలో కలిగివున్నవారు, జనవరి 31 వ తేదీలోపల విషయం ప్రభుత్వానికి తెలియజేయవచ్చునని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ నిన్న ప్రకటించింది.

———:o:———

ప్రధాని పర్యటనలకు శ్రీ పి. వి. అనువాదం

హైదరాబాదు, జనవరి 5 : ప్రధాని ఇందిరాగాంధి తెలంగాణా పర్యటనలో అన్ని బహిరంగసభలలోను ఆమె హిందీ ప్రసంగాన్ని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలుగులోకి అనువాదం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో అంతటపర్యటనలో పని చేస్తున్న షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలవారి ఉద్యోగుల సమావేశ విజయవాడలో జనవరి 15, 16 తేదీలలో జరుగనుంది.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రికదినపత్రిక, పచ్చితవారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

పూరు :	జిల్లా :
పిడుగురాళ్ళ —	గుంటూరు
కనుమూరు —	కృష్ణా
ఉలవపాడు —	నెల్లూరు

మేనేజరు, ఆంధ్రపత్రిక

మంగళగిరి గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామపంచాయతీ పరిధిలో రోడ్ల వనులు చేయుటకు గానుపీలువేయబడినటెండర్లు 16—1—67 తేదీ సాయంత్రం 3—30గం. వరకు సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారివేగాని లేక వారి అనుమతిపొందినవారివేగాని అందుకొనబడును. మరియు వచ్చిన అన్ని టెండర్లు అదే దినము సాయంత్రము గం.4—00 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో పరిశీలింపబడును. ప్రతి పర్సుకు ఎస్టిమేటు రేటుపై 5% చొప్పునధరావత్తు చెల్లించుకోవలెను. ఎస్టిమేటు మొత్తం విలువ : రు. 2950

కావలసిన వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

సి. హెచ్. తిరిపాలు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం : (14)/1966-67

ఈ క్రింద తెలుపబడిన ఉద్యోగములకు, ఖాళీలసంఖ్యలకు, పనిచేయ రిక్రూటుమెంటు ద్వారా అభ్యర్థులను యెన్నుకొనుటకై లేదు 2—2—1967 సా. 5 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఉద్యోగము పేరు, సర్వీసు	జీతము స్కేలు	ఖాళీల సంఖ్య
	రు.	
1. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ అండ్ స్టాటిస్టికల్ సర్వీసు నందు డిస్ట్రిక్టు స్టాటిస్టికల్ ఆఫీసరు	325—20—425—25—600	3
2. ఆంధ్రప్రదేశ్ జనరల్ సర్వీసులో స్ట్రైబల్ కల్చరల్ రీసర్చి అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూటునందు లెక్చరర్.	325—20—425—25—600	1
3. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసు నందు క్లినికల్ సైకాలజిస్ట్.	325—20—425—25—600	2

అర్హతలు : ఈ క్రింద తెలిపిన లేక దానికి సమానమైన అర్హతలు కలిగివుండవలెను.

డిస్ట్రిక్టు స్టాటిస్టికల్ ఆఫీసరు ఉద్యోగమునకు

(ఎ) ఎం. ఏ. లేక ఎం. ఎస్సి. లేక ఎం.కామ్. డిగ్రీని స్టాటిస్టిక్స్, లెఖలు, ఎకనామిక్స్ లేక కామర్సునందు గుర్తింపబడిన యూనివర్శిటీనుండి పొందియుండవలెను. మరియు (ii) స్టాటిస్టికల్ పనులందు 3 యేండ్లకు తక్కువగాని అనుభవము లేక (బి) (i) గుర్తింపబడిన యూనివర్శిటీనుండి వ్యవసాయములో బి.ఎస్సి. డిగ్రీ మరియు (ii) వ్యవసాయమునకు చెందిన పనులలో 2 యేండ్లకు తక్కువకాని అనుభవము మరియు స్టాటిస్టికల్ పనులందు ఒక యేడాది అనుభవము. గమనిక : ప్రభుత్వ ఉద్యోగులలోనుండువారుకూడా యీఉద్యోగమునకు దరఖాస్తు చేయవచ్చును.

స్ట్రైబల్ కల్చరల్ రీసర్చి అండ్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్ నందు లెక్చరరుగా నియమింపబడుటకు

గుర్తింపబడిన యూనివర్శిటినుండి, సోషియాలజీ లేక ఆంత్రోపాలజీ లేక సోషల్ వర్కునందు ఫస్ట్ లేక సెకండుక్లాస్ మాస్టర్స్ డిగ్రీ. గమనిక: పైన తెలిపిన అర్హతలు లేకుండగా, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సర్వీసెస్‌నందు స్ట్రైబల్ వెల్ఫేర్‌నందు డిప్లొమా పొందియుండవలెను.

క్లినికల్ సైకాలజిస్టులుగా నియమింపబడుటకు.

(i) గుర్తింపబడిన యూనివర్శిటి నుండి, సైకాలజీలో ఎం.ఏ. డిగ్రీ మరియు (ii) గుర్తింపబడిన పంజాబునుండి మెడికల్ మరియు సోషియల్ సైకాలజీ డిప్లొమా.

వయస్సు : తేది 1—7—1966 నాటికి (i) 18 యేండ్లకు పైన మరియు (ii) (ఎ) 40 యేండ్లకు తక్కువగా (స్ట్రైబల్ కల్చరల్ రీసర్చి అండ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ లెక్చరరు ఉద్యోగమునకు) (బి) యితర రెండు ఉద్యోగములకు 30 యేండ్లకు తక్కువగాను వుండవలెను.

గమనిక : పిహెచ్.డి. వంటి ఉన్నత విద్యార్హతలుగల అభ్యర్థులను డిస్ట్రిక్టు స్టాటిస్టికల్ ఆఫీసరుగా ఎన్నుకొనునప్పుడు గరిష్ఠ వయోపరిమితి 35 యేండ్లకు పరిమితము చేయబడును. ప్రభుత్వ ఉద్యోగములలో నున్నవారిని తగిన అర్హతలుగలవారికి పిలువనంతవరకు హెచ్చు వయోపరిమితి సడలింపబడును. హెచ్చు వయోపరిమితిలో సడలింపులు చూపబడు వ్యక్తుల తరగతులు, "అభ్యర్థులను, కమిషన్‌వారు యిచ్చు పబ్లిటు నోటీసులు"యందు వివరించబడియున్నవి.

ఫీజు : తెల్లింపబడిన ఫీజు రూ. 15/— యు ద్దరము లో పనిచేసినవారికి (జనరల్ సైకిలులలోనూ) మరియు షెడ్యూల్డు కులము/తెగలు మరియు ఆంధ్రప్రదేశ్ ఏతెగ్రు ప్రాంతమునందోని ఆదిమనివాసి జాతులు పై ఫీజు తెల్లించనక్కరలేదు.

దరఖాస్తు ఫారములను మరియు పూర్తి వివరములను సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదువారుండి కావలసిన ఉద్యోగ వివరములు తెలుపుచూ—అభ్యర్థనపై పంపబడును. ప్రతి అభ్యర్థనతో రు. 1/— విలువగల క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరును అసిస్టెంట్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారి పేరున 23—12—1966 తేదీకి దరిమిలా లేక అటువిమ్మట తీసిన స్వంత అడ్రసుగల 25 cm x 10 cm కొలతలతో 0—25 పైసల స్టాంపు అంటించిన కవరున్ను పంపించుచున్నారు. మరియు ఏ నిర్దేశిత నమూనా అభ్యర్థనలు గమనించబడవు.

పనులు లభ్యమైతేనే ఉక్కుఫ్యాక్టరీ స్థాపన

—ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి) రామాయంపేట, జ. 4 : "ఉక్కు కర్మాగారంపైనా వైఖరి సుస్పష్టం ఇది ఆర్థిక సంబంధమైన విషయం మనం పనులను కనుగొనజాలక పోయినట్లయితే, అది కష్టం కావచ్చు" అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటి సాయంత్రం ఇక్కడి ప్రజలను హెచ్చరించారు.

జహీరాబాదులో ప్రసంగించిన అనంతరం ఇక్కడి పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతున్న సందర్భంలో, నేడు జిల్లా ప్రసంగాలలో ఉక్కు కర్మాగార సమస్యను గురించి ఎందుకు ప్రస్తావించలేదని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని పై విధంగా తెలిపారు.

తాను రాష్ట్రంలో నేడు జరిపిన పర్యటన ఉత్తమమైనదని, కాంగ్రెసేతర ప్రజల అచంచల విశ్వాసాన్ని తాను గుర్తించానని ఈ ప్రాంతాలను గురించి కొంత తెలుసుకునేందుకు మరిన్ని అవకాశాలు లభించినవని ఆమె అన్నారు.

కాంగ్రెస్ ఆంధ్రలో నుంచి మెజారిటీతో గెలుపొందగలదని, ఇక్కడ కాంగ్రెస్ ఎంత అధికారంలోకి రాగలదన్న తన విశ్వాసం ఎంత బలపడ్డదనేదానిపై, ఇక్కడ కాంగ్రెస్ ఇంకా బలపడవలసిన అగత్యం ఏమీ లేదని ప్రధాని వివరించారు.

కారులో 200 మైళ్లకు పైగా నేడు పర్యటించిన ప్రధానమంత్రి నేటి రోజున మొత్తం ఆరు సభలలో ప్రసంగించారు. ప్రతి సభలోను కూడా ఆమె తన ప్రసంగాన్ని "సోదరసోదరీమణులారా" అనే తెలుగు మాటలతో ప్రారంభించి ఆ తరువాత హిందీలోనే ప్రసంగించారు. రామాయంపేట బహిరంగసభ చివరలో ప్రధానమంత్రి "కాంగ్రెసుకు వోటు వేయండి" అని తెలుగులో అన్నారు.

ఇంత సుదీర్ఘమైన ప్రయాణం చేసిన అనంతరం కూడా ప్రధానమంత్రి ఉల్లాసంగా కనిపించారు.

ప్రధానమంత్రి ప్రసంగించిన అన్ని బహిరంగసభలకు ప్రజలు ఆసంఖ్యాకంగాహాజరైనారు. పెక్కుచోట్ల పురుషులకంటే స్త్రీల సంఖ్య ఎక్కువగా కనిపించింది.

"ఆంధ్ర ప్రజలకు నా శుభాకాంక్షలు" అన్న వాక్యంతో ప్రధానమంత్రి పత్రికావిలేఖరులతో ఇష్టాగోష్ఠి ముగించారు.

———:o:———

విదేశీ యాత్రికులను ఆకర్షించేందుకు చర్యలు

శ్రీ పూనాచా వివరణ

న్యూఢిల్లీ, జనవరి 4 — ఈ ఏడాది విదేశాలనుంచి వచ్చే యాత్రికులకు పెక్కు మిన పోయింపులను గురించి కేంద్ర టూరిజం శాఖ మంత్రి శ్రీ పి. ఎం. పూనాచా నేడు ప్రకటిస్తూ, విదేశాలనుంచి వచ్చేఉ మిత్రుల పట్ల ఆదరభావంతో వ్యవహరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బిక్కరాజ్యసమితి 1967 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ మిత్ర యాత్రా సంవత్సరంగా ప్రకటించింది.

భారతీయ సంప్రదాయాన్ని అనుసరించి విదేశీ మారక ద్రవ్య ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని విదేశీ యాత్రికుల పట్ల ఆదరభావంతో వ్యవహరించాలని శ్రీ పూనాచా నేడిక డ పత్రికా గోష్ఠిలో విజ్ఞప్తి చేశారు.

ఈ యాత్రికులంతా లక్షాధికారులుగా భావించరాదని, వీరిలో పెక్కుమంది మధ్య తరగతికి చెందినవారన్న విషయాన్ని వర్తకులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

———:o:———

నరసాపురం బస్ డిపోలో 3 రోజులుగా బస్సులు నడవని స్థితి

నరసాపురం, జనవరి 3 : ఇక డ ఆర్. టి. సి. బస్ డిపోలో, పుష్కరాలు పనివేళలు మార్చువేసినందున ఉద్యోగులు తమ విధులకు గైరుహాజరు అవుతున్న ఫలితంగా, మూడు రోజులనుంచి ప్రభుత్వ బస్సులేవీ నడవటం లేదు.

అనేకమంది ప్రయాణీకులు ఎటూ కదలటకు వీలులేక నిర్విరామంగా వచ్చింది.

———:o:———

మలేశ్వరం నియోజక వర్గంకు శ్రీ నిరంజనరావు పోటి

బందరు, జనవరి 4—బందరు పనిమీద చెందిన గ్రామ పర్యంచిలు సుమారు 600 మంది ఇక డి మిస్సిపాలులో శ్రీ తుమ్మగుంట నాగభూషణరావు (పల్లపోలు పంచాయతీ అధ్యక్షులు) అధ్యక్షతను నేడు సమావేశమయి, పార్లమెంటు నియోజకవర్గంనుండి తాము సభకు శ్రీ బుర్లగడ్డ నిరంజనరావు (పబ్లిక్ అధ్యక్షులు(సి ఇండిపెండెంటు) అభ్యర్థిగా పోటి చేయుంచుటకు తీర్మానించారు. 21 మందితో ఎన్నికల పరిపాలన ఎన్నుకున్నారు. శ్రీ నిరంజనరావు కాంగ్రెసు టికెటుకు దరఖాస్తుచేసి వున్నారు కాని ఆ విషయం కూడా సమావేశంలో కొందరు నాయకులు కాంగ్రెసు వాయకత్వాన్ని విమర్శించారు. (స్వవి.)

చైనా రష్యా మద్దతుదారుల మధ్య గలభా

ఆఫ్రో-ఆసియా సమైక్య సంఘం పత్రికాపలిఖితుల గోష్ఠిలో సంఘటన

కిలుంబో, జనవరి 4: ఆఫ్రో—ఆసియన్ సమైక్యసంస్థ ప్రధాన కార్యదర్శి బరిపిన పత్రికా విలేకరుల గోష్ఠికి గలభాల్ల విఘ్న అంతరాయం కలిగింది. చైనాను, రష్యాను బలపరచేవారి మధ్య కేకలతో అంతరాయం ఏర్పడింది.

ఆఫ్రో—ఆసియన్, లాటిన్, అమెరికన్ ప్రజల సంఘ సమైక్యతా వారం సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీ యూసఫ్‌సిబి ఈ పత్రిక విలేకరులగోష్ఠి ఏర్పాటు చేశారు.

ఆఫ్రో—ఆసియన్ సమైక్యత సంఘానికి చెందిన చైనా అధికారి రష్యా ప్రతినిధులను విమర్శించారు. నిలువదంపు పరిశీలించలేదు.

బల్గేరియన్ ప్రతినిధి మంగళకు నిరసనగా నిష్క్రమించి వెళ్లారు. చైనా అధికారి శ్రీ లియ. ఎం గ్ యు మాట్లాడుతూ శ్రీ సిబి కోరారు. ఆయన అంటుకు నిరాకరించారు. అందుకు నిరసనగా సిబి, సంకోంబరుకోవాలోకోట్ చేశారు.

తన ప్రకటన చదివి సర్వంతం కింగ్ కూర్చొనలేదు.

లోక్‌సభ సీట్లు పెంపు

న్యూఢిల్లీ, జనవరి 4: లోక్ ఎన్నికలతత్వాపార్లమెంటులో సభ్యుల సంఖ్య 521 దాకా పెరుగుతుంది. ఇది లోగడ సంఖ్యకన్నా 12 ఎక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ సీట్ల సంఖ్య 41 నుంచి 43 కి పెరిగింది. అని ఒక పత్రిక ప్రకటనలో పేర్కొనబడ్డది.

"దేశ భద్రతకు ముప్పు" ఇంకా తొలగిపోలేదు

సిరిసిల్ల సభలో ప్రధాని హెచ్చరిక : ఎట్టి అవాంతర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంకావాలని ఉద్బోధ

('ఆంధ్రపత్రిక'ప్రత్యేక ప్రతినిధి)

సిరిసిల్ల, జనవరి 4: ఇప్పుడు సరిహద్దుల్లో యుద్ధం లేకపోయినప్పటికీ, రేపటి నేడల నుంచి మన దేశభద్రతకు, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు ఈనాటికీ పూర్తిగా తొలగలేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం ఇక్కడి ప్రజలను హెచ్చరించారు. ఈ విషయంలో ఎట్టి అవాంతర సంఘటనలనైనా ఎదుర్కొనడానికి దేశం సంసిద్ధంగా ఉండాలనిఅన్నారంగాలలో ఉత్పత్తిని పెంపొందించి తన కాళ్లపై తాను నిలబడినపుడే ఇది సాధ్యమని, వాల్గవ ప్రణాళికలో విదేశ సహాయం అవకాశాలు సాలా మందకొడిగా వున్నవని ఆమె అన్నారు.

ఇక్కడ జరిగిన బహిరంగ ప్రజానీకం హాజరైన ఒక బహిరంగసభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ సరిహద్దులలో ప్రస్తుతం వున్న ప్రశాంతతను పురస్కరించుకొని ప్రజలు ఉదాసీన వైఖరితో ఉండరాదని ఎట్టి అవాంతర పరిస్థితిని ఎదుర్కొనడానికైనా సిద్ధంగా ఉండాలని ఉద్బోధించారు. ఈ సభకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

సాయుధజాతికి కాంగ్రెస్ పార్టీ నిర్వచనం విమిటంటే అన్ని రంగాలలో ఉత్పత్తిని పెంపొందించడం, సాంఘిక, ఆర్థిక లాభాలను ప్రజలందరికీ సంపాదించి పెట్టడమని ప్రధాని వివరించారు. బిటిక్ సామ్రాజ్యవాదం పై విజయవంతమైన పోరాటం సాగించిన క్రమంలోని రెండు అంతర్గత శత్రువులనుగా దారిద్ర్యం వెనుకబడినతనం — పై పోరాటములో ఇంతవరకు విజయం సాధించలేకపోయామని ఈ రంగంలో విజయం సాధించగలిగినామంటే, ఆర్థికస్వాతంత్ర్య సాధనకు సమీప్యం కాగలదని ప్రధాని అన్నారు. ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థద్వారా మాత్రమే దారిద్ర్య నిర్మూలన సాధ్యపడగలదన్నారు.

రామన్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్‌కు వోటు వేయవలసిందిగా శ్రీమతిగాంధి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, ఇండిపెండెంట్ అభ్యర్థులను బలపరచవద్దని ప్రజలను హెచ్చరించారు. వారికి ఒక విధానం కార్యక్రమం అంటూ లేదని వారిని బలపరచడం రాష్ట్ర శ్రేయస్సుకు హానికరం మాత్రమేనని అన్నారు.

శిరిసిల్ల శాసనసభ నియోజక వర్గం నుంచి పోటి చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జె. నరసింగరావు ప్రధానమంత్రిని సాలబోరంతో సత్కరించారు.

కామారెడ్డిలో నిజామాబాద్ జిల్లా ప్రజలు 2000 బస్తాల తియ్యం బియ్యం బీహార్ రాష్ట్రంలో దుర్భిక్ష బాధితుల సహాయార్థం ప్రధానికి అందజేశారు. వారిని ప్రధానమంత్రి అభినందించారు.

కామారెడ్డినుంచి శాసనసభకు శ్రీ వెంకట రామారెడ్డిని ఎన్నుకోవలసిందిగా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరీంనగర్‌లోక్‌సభ నియోజక వర్గానికి పోటి చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జె. రమాపతిరావు అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కూడా కోరారు.

రామాయంపేటలో ప్రధానమంత్రి రాష్ట్రంలో పర్యటించి కాంగ్రెస్ సందేశాన్ని ప్రజలలో వ్యాపితం చేస్తున్నందుకు ఆమెను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రధానమంత్రి పర్యటనవల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో నైతిక శక్తి ఇనుమడించి గలదన్న ఆశాభావం వ్యక్తపరచారు..

15 సంవత్సరాల స్వల్ప కాలంలో భారత్ సాధించినంతటి ప్రగతిని ఏ దేశం సాధించలేదని, అయితే సమస్త ఈ ప్రగతితో సంతృప్తి చెందలేదని, దీనిని మరింత శీఘ్రతరం చేయగోరుతున్నామని ప్రధానమంత్రి అన్నారు. ప్రజలు ఉత్సాహంతోను, కృతనిశ్చయంతో పని చేసినట్లయితే దేశం స్వయం సమృద్ధం కాగలదన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తపరచారు

రామాయంపేట శాసనసభా నియోజక వర్గం నుంచి లోక్‌సభ నియోజకవర్గాలకు పోటి చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీమతి రెడ్డి రత్నమ్మ శ్రీమతి నంగం లక్ష్మీబాయి లకు వోటు వేయవలసిందిగా ఆమె ప్రజలను కోరారు.

ప్రధానమంత్రి పర్యటన సందర్భంలో ఆమెను ప్రజలు సన్నిహితంగా చూసి పరిపూర్ణ అభినందనల్ల తెలుపుకొనడానికి వీలుగా ఆమె కారు పెక్కు చోట్ల ఆపడం జరిగింది. కొన్ని చోట్ల ప్రధానమంత్రి కారు దిగివచ్చి మండుటెండలో గంటలతరబడి తమకోసం వేచి వున్న ప్రజలతో కొద్ది మాటలు ముచ్చటించారు.

పురాణ ప్రసిద్ధ దేవాలయాల ఉద్ధరణ ఆవశ్యకత

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 4: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న ఆదివారం నిలయంలో జరిగిన రాష్ట్రములో అన్ని దేవాలయాల ఉద్ధరణ నిధి సంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ పురాణ ప్రసిద్ధమయిన శిల్ప సంపద గల్గిన దేవాలయాల ఉద్ధరణకు ముందు ప్రభుత్వం, ప్రజలు పూనుకొనవలసి వుందని హితవు ఇచ్చారు.

సమావేశానికి దేవాదాయ శాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శాసనసభ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, నగర మేయర్ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణదేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ జి. నారాయణి చెట్టి హాజరయ్యారు.

దేవాలయాల ఉద్ధరణ నిధి సంఘం యీ క్రింది విధంగా రు. 95,000 ఆయా జిల్లాలలో దేవాలయాల ఉద్ధరణకు కేటాయించింది.

మొగలేశ్వరస్వామిదేవాలయం మొగలి (చిత్తూరు జిల్లా) రు. 25,000 లు. శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయం (నీలపాయం పల్లి, కడపజిల్లా) రు. 10,000. పాండురంగస్వామి దేవాలయం, కోయిలకుంట్ల (కర్నూలు జిల్లా) రు. 10,000. వివేకానంద శతజయంతి స్మారక సంఘం పాటశాల (మలక్‌పేట, హైదరాబాద్) రు. 5,000. ఆంజనేయస్వామి గుడి (మునిబత్రు(రు.) నల్గొండ గోదావరిజిల్లా), రు. 5000. లక్ష్మీనరసింహస్వామిగుడి (పాలకొండపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా) రు. 5000. భీమలింగేశ్వరస్వామి గుడి నరసాపురపుపేట, (గుంటూరుజిల్లా) రు. 25,000. సీతారామస్వామిగుడి)గొల్లప్రోలు, తూర్పుగోదావరిజిల్లా), రు. 5000 సిద్ధేశ్వరాలయం (నుంచెల, కరీంనగర్‌జిల్లా) రు. 5,000. దేవాలయాల ఉద్ధరణ నిధి యిందు లక్షల రూపాయలు ప్రస్తుతం వున్నవి. ఈ మొత్తంగాక, శ్రీ శైలం, భద్రాచలం, అహోబిలం, కాళేశ్వరం, వారి దేవాలయాల ఉద్ధరణకు వేరువేరు ఉద్ధరణ నిధి సంఘాలు వున్నవి.

కొరత రాష్ట్రాలకు కేంద్రంచే ఆహారం కేటాయింపుల కోత

నిల్వల సేకరణ పెంపుదలకు చర్యలు : ప్రభుత్వ ఆహార విధానంలో పరిణామాలు

న్యూఢిల్లీ, జనవరి 4: సంవత్సరాయంగా కొరత నెదుర్కొంటున్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆహారధాన్యాల కేటాయింపులో తీవ్రమైన కోత, దేశంలో నిల్వల సేకరణ (ప్రొక్యూర్‌మెంట్) పెంపొందించడం, ప్రస్తుతం వున్న పంపిణీ కంట్రోల్సు కొనసాగింపు మున్నగునవి ఆహారవిధానం ప్రధానాంశాలని ప్రభుత్వం విడుదలచేసిన సమీక్షలో తెలియజేయబడింది.

1966-67 సంవత్సరంలో, మొదట అంచనా వేసిన 10 కోట్ల టన్నుల ఆహారోత్పత్తికి, ఇప్పుడు అంచనా వేసిన 8 కోట్ల టన్నుల ఆహారోత్పత్తికి మధ్య 150 లక్షల నుంచి 2 కోట్ల టన్నుల వరకు తారతమ్యం ఉంటుందని ఈ పత్రంలో అంచనా వేయబడింది.

దిగుమతులద్వారా ఈ వ్యత్యాసాన్ని పూడ్చడం సాధ్యం కాదు కనుక బీహార్, ఉత్తర ప్రదేశ్‌ల వలె తీవ్రంగా దెబ్బతినిన సంప్రదాయసిద్ధమైన కొరత రాష్ట్రాలకు కేటాయింపులోకోత విధించడం, దేశంలోమార్కెట్ లలోని మిగులు ధాన్యాలను సాధ్యమయినంత గరిష్ఠ స్థాయికి పేకరించి నిల్వ చేసే కృషిని తీవ్రతరం చేయడంతోటే గత్యంతరం లేదని ఈ సమీక్షలో పేర్కొనడం జరిగింది.

ప్రస్తుతం నిర్మాణదశలో వున్న జాతీయ ఆహారబడ్జెట్‌ను గురించి నామమాత్రంగా మాత్రమే ఈ సమీక్ష ప్రస్తావించింది.

(కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన నిపుణుల సంఘం నేడు సమావేశమై దీనికి సంబంధించిన వివరాలను గురించి చర్చించింది.)

ఈ సంవత్సరం జాతీయ ఆహారపు బడ్జెట్ క్రమబద్ధంగా, వాస్తవిక ప్రాతిపదికపై రూపొందించాలని, నిల్వల సేకరణకు లక్ష్యాలను పెంపొందించాలని సూత్రప్రాయముగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు ఈ సమీక్ష తెలిపింది.

కంట్రోల్సును గురించి ప్రస్తావిస్తూ మండలాల వ్యవస్థ కింద రూపొందించిన ఆహారం కంట్రోల్సు, ప్రభుత్వం సిద్ధాంత రీత్యా అన్ని విధాల పాటించే విధానం కాదని రెండు వంటలు బాగా వండి, తగు నిల్వలు లభ్యమయినట్లయితే, ప్రస్తుతం వున్న కొన్ని నిర్బంధాలనుంచి ఆహార రంగానికి స్వేచ్ఛ కలిగించే అవకాశం కలదని ఈ సమీక్ష వివరించింది. కొరత పరిస్థితిలో పంపిణీలో సమానత్వ సాధనకు స్వేచ్ఛామార్కెట్ యంత్రాంగంపై ఆధారపడజాలమని పేర్కొన్నది.

లోగడ మండలాల ఆహార రవాణాపై నిర్బంధాలు లేని సమయంలో ప్రయివేట వర్తకుల ద్వారా రాష్ట్రాల సరిహద్దులలో ఆహారరవాణా క్లిష్టమయి నిల్వలు దాచి వేయడం, మిగులు రాష్ట్రాలలో కూడా అనేక ధరలు వుండడం సంభవించిన విషయాన్ని ఈ సమీక్ష ప్రస్తావించింది.

అయితే ఉత్పత్తి విషయంలో నిర్బంధ చర్యలేవీ వుండబోవని స్పష్టం చేసింది. 1966-67వ్యవసాయక సంవత్సరంలో ఉత్పత్తిని గురించి నిర్దిష్టంగా ఇప్పుడు అంచనా వేయడం సాధ్యం కాదని, అయితే ఉత్పత్తి 2 కోట్ల 80 లక్షలనుంచి 8 కోట్ల 50 లక్షల టన్నులవరకు ఉండగలదని ప్రాథమిక అంచనాల వల్ల తెలుస్తున్నదని ఈ సమీక్ష వివరించింది.

1966 నవంబర్‌నుంచి 1967 డిసెంబర్ వరకు గల 14 నెలల కాలంలో కోటి టన్నుల ఆహార ధాన్యాల దిగుమతికి గత ఆగస్టులో కార్యక్రమం రూపొందించబడిందని 9 కోట్ల టన్నుల మేరకు ఆహారధాన్యాలు ఉత్పత్తి కాగలన్న ఆశాభావంతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని తెలిసింది.

అంచనా వేసిన ఉత్పత్తికి అంతకుముందు లభ్యం కాగలదని అంచనా వేసినదానికి మధ్య 150 లక్షలనుంచి 2 కోట్ల టన్నుల వరకు వుండే అంతరాన్

భూగర్భ పరిశోధనకు అత్యధికంగా వ్యయం

డాక్టర్ భగవంతం ఉద్బోధ: హైద్రాబాద్‌లో అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల గోష్ఠి ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 5.

పరిమితమైన వనరులు గల భారతవంటి దేశం 'భూమితో' నేరుగా సంబంధం లేని విషయాలకోసం హెచ్చుగా డబ్బు ఖర్చుపెట్టలేదని, రక్షణ మంత్రి జైజ్ఞానికి సలహాదారు శ్రీ డాక్టర్ సూరి భగవంతం నిన్న యిక్కడి నొక్కి చెప్పారు.

అంతర్జాతీయ అణు కిరణాలను పరిశీలించటానికి ఆయనపెట్టిన సిద్ధాంతం గురించి ఆయన మాట్లాడుతూ, ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతం ఆధారంగా జైజ్ఞానిక పద్ధతులు అన్వేషించేందుకు అనేకంగా సైనికులు ఎందుకు పోరాడాలి అనే ప్రశ్నం కనుక అడగాలేదని అయన అన్నారు.

భూగర్భంలో వెయ్యి కిలోమీటర్ల వరకూ వున్న పరిస్థితి గురించి అధ్యయనం చేయటానికి అంతర్జాతీయంగా ఏర్పాటైన గోష్ఠిని ప్రారంభిస్తూ అయన ఇలా అన్నారు. ఈ గోష్ఠి అయిదురోజులపాటు జరుగనుంది.

ఈ సదస్సు కార్యక్రమం 1965 లో ప్రారంభమైంది. 1970 నుంచీ జరుగుతుంది. ఇందులో మొత్తం 47 దేశాలు పాల్గొంటున్నాయి.

దీని ప్రారంభానికి గోష్ఠికి అమెరికా, రష్యా, పశ్చిమజర్మనీ, జపాన్, దక్షిణ వియత్నాం లతోపాటు మొత్తం పదిహేను దేశాల నుంచి పదిహేను మంది భూగర్భ శాస్త్రవేత్తలు హాజరైనారు.

భూగర్భ పరిశోధనకై భారత్ కార్యక్రమంలో ఛార్జీబెల్ట్, కడప, యూరేనియం గనులు, ఆంధ్రలో కొండలు, పింగళూరు ప్రాంతాలలో బంగారు పరిశోధన ప్రధానమైనవి.

డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, భారతదేశ ప్రమేయంలోకల్లా అత్యంత లోతైన కోలారు గనులు ఉన్నవని, హిరణ్యాలు, దక్షిణ సీమలూరు మొదలైనవి ఉన్నవని, యురేనియం నిక్షేపాలు పైజ్ఞానిక పరిశోధన సాగించేందుకు ఏవీ చెప్పారు. ప్రభుత్వ ప్రమేయంతో సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవలసిందని అయన గోష్ఠిలో పాల్గొంటున్న యువశాస్త్రజ్ఞులను ఉద్బోధించారు.

భారత ప్రభుత్వానికి భూగర్భశాస్త్ర సలహాదారు అయిన డాక్టర్ డి. ఎన్. వాడియా మాట్లాడుతూ, భూగర్భ పరిశోధనాలంగలో అనేకమంది ప్రత్యేకమైన స్థానం ఉన్నదని, భూగర్భ శాస్త్రానికి యువకుడ పరిశోధన ఎంత అవసరమో వివరించారు.

గోష్ఠికి, భూగర్భ పరిశోధనాలకు అధ్యక్షులు డాక్టర్ కె. ఆర్. రావుగారు అధ్యక్షత వహించారు.

భూగర్భ పరిశోధనాలకు అంతర్జాతీయంగా ఏర్పాటైన గోష్ఠిని ప్రారంభిస్తూ అయన పైవిధంగా అన్నారు. ఈ గోష్ఠి అయిదురోజులపాటు జరుగనుంది.

ఈ పరిశోధన

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు నం. మార్గశిర బ. పంచమి: శుక్రవారం

1967 సం. జనవరి 6 శుక్రవారం శుక్ర: పంచమి: రా. 2.11, విశాఖ రా. 12.13, శ. వర్జ్యం 7.55 వరకు తె. 4.8 మొదలు 5.42 వరకు.

1967 సం. జనవరి 7: శనివారం: ద్వాదశి: రా. 1.4, అనూరాధ రా. 11.43, వర్జ్యం: తె. 5.15 మొదలు

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరవర యప్రియము తమ మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ విదుల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసు నం. మార్గశిర బ. పంచమి: శుక్రవారం

ఆహార రంగం

—:o:—

తెలంగాణా పర్యటనలో ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ ఒక మాట అన్నారు స్వాతంత్ర్యం కోసం అయిన పోరాటం ముగిసి, ఆ స్వాతంత్ర్యాన్ని దేశం అనుభవిస్తూ దారిద్ర్యం మీద పోరాటం ఇంకా సాగవలసివున్నదని, ఈ పోరాటంలో విజయాన్ని సాధించినప్పుడే ప్రజలకు సుఖము శాంతి లభిస్తాయని ఆమె చెప్పిన ఆమాటల తాత్పర్యం అయివుంది అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలు కావస్తున్నది. ఈ 20 సంవత్సరాలలోను దారిద్ర్య నివారణకు జరిగిన పోరాటంయొక్క పద్ధతి ఎట్లా వున్నది? ఆహార రంగంలో విజయాన్ని సాధించినప్పుడే గాని దారిద్ర్యం తొలగిపోదు కాదు కదా! ఆ రంగంలో మన కృషి ఎంత దీప్తిగా ఉంది. ఈ విషయాలు ఈ సందర్భంలో ఆలోచించుకోవలసిన అవసరం కనిపిస్తున్నది.

ఇటువంటి పరిశీలనకు పీలుగా ఇప్పుడు కేంద్రప్రభుత్వం వారు ఈ రంగంలో, తమ తక్షణ ఆహార విధానాన్ని గురించి ఒక సమీక్షనుజారీ చేశారు అందులో వారు ముందు వేసుకొన్న అంచనాలకు, ఇప్పుడు తేలుతున్న విషయాలకు ఏమాత్రము సంబంధం వున్నట్లు కనిపించడం లేదు. ఇందుకు 2 సంవత్సరాలు వరసగా అనావృష్టి ఏర్పడటం ఒక ప్రధాన కారణంగా ప్రదర్శించవచ్చు కాని ఈ అనావృష్టి మన దేశానికి కొత్తది కాదు అందువల్ల ఇప్పుడు ఈ అనావృష్టి వాదం చెల్లదు ఆ విషయాన్ని, దానికి న్యూనాధిక్యంతో సహదృష్టిలో, మదంవుల భాగంగా ఉంచుకొంటే అన్ని విషయాలను గురించిన్ని ఆలోచనలు చెయ్యవలసి వుంటుంది.

అదీగాక ఇంటి దాకా ఏవి తరుగు రాష్ట్రాలో అవే తరుగు రాష్ట్రాలుగా, మిగులు రాష్ట్రాలు మిగులు రాష్ట్రాలుగా ఉండి పోతున్నాయి. మిగులు రాష్ట్రాలు మిగులు రాష్ట్రాలుగా ఉండటం వలన మిగులు ముదావహము అయిన విషయమేగాని, తరుగు రాష్ట్రాలు మరీ తరుగు రాష్ట్రాలు అవుతూ ఉండటమే విచిత్రంగా కనిపిస్తుంది మన దేశం వంటి పెద్ద దేశంలో తరుగు రాష్ట్రాలను కనీసం కనీస్తు అవసరాలను ఎండించుకొనే ప్రాంతాలు [illegible] ప్రదేశాలలో [illegible] అవసరం కలిగి వుంది. ఇప్పుడు ప్రధాన ఆహార పంట తాలూకు సిద్ధ [illegible] చెబుతున్నా, దాన్ని బట్టి ప్రధానంగా ప్రజలు జీవనమును ఈ పద్ధతినే అనుసరించడం పద్ధతి అని అర్థం అవుతున్నది కాని మన జీవితంలో ఎందుచేతనో ఈ పద్ధతి ఖచ్చితంగా అనుసరించబడుతున్నట్లు తోచదు

ఆహార రంగానికి, వ్యవసాయరంగానికి ప్రధాన ప్రణాళికను ప్రాముఖ్యము ఇస్తున్నాము అంటూనే, ప్రధాన ప్రణాళిక నడిమి కాలంలో దెబ్బతిని పోయిందని ప్రభుత్వం ఒప్పుకొనడం జరుగుతున్నది ఇది ఎన్నివిధాల ఆలోచించి మార్దామన్నా అర్థం కాని విషయం ఈ సంవత్సరము, నిరుడు దేశంలో కొన్ని ప్రాంతాలలో అనావృష్టివలన వచ్చిన బాధను అంగీకరించవలసిన్నా, ఇప్పటికీ అమలు జరిగిన ప్రణాళికలలో మొదటి ప్రణాళికను తీసివేస్తే తక్కిన రెండు ప్రణాళికలలోను కూడా వ్యవసాయ రంగం పరిస్థితి హస్తినాస్తిగానే ఉంటూ రావడానికి కారణం ఏమిటి?

ఈ ప్రశ్నను గూర్చి గట్టిగా ఆలోచించని పక్షంలో దారిద్ర్యం మీద మనం సంకల్పించి, సాగిస్తున్న పోరాటంలో విజయం ఎప్పటికప్పుడు దూరం అవుతూనే ఉంటుంది ఇందుకు మూడు ప్రణాళికల మన అనుభవమే సాక్ష్యం ఇది కాదనడానికి వీలులేనంతగా ఉంది. దీనినిబట్టి మన ప్రణాళికలలో ప్రాధాన్యతల నిర్ణయం దగ్గర, వానిని అమలుపరచడం దగ్గర కూడా తబ్బీళ్లు వస్తున్నాయని స్పష్టంగా విదితం అవుతున్నది. దక్షిణ రాష్ట్రాలను తీసుకుంటే ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే నిజమైన మిగులు రాష్ట్రంగా ఉంది ఇట్లా కాక తక్కిన రాష్ట్రాలుకూడా వ్యవసాయాభివృద్ధికి కనీస కృషిని జరిపి ఉన్నట్లయితే, కనీసం బియ్యం విషయంలోనైనా దేశం కొంత బయటపడి ఉండేది రాజకీయాలలో వాగ్దానాలకు లాగానే, ప్రణాళికలలో ప్రాధాన్యతలకు కూడా రెండు రకాల అర్థాలు పుడుతూ వున్నందువల్ల ఏపనీ అనుకొన్నది అనుకొన్నట్లు జరక్క, దేశం యేటికాయేడు ముందుకు పోవడానికి బదులు వెనక్కు పోతున్నది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నా, దారిద్ర్యం మీద పోరాటాన్ని సాగించి అందులో విజయాన్ని సాధించాలన్నా అందుకు పద్ధతి ఇది కాదు అందుకు చేతలలోను. మాటలలోను కూడా నిజాయితీ, క్రమశిక్షణ, కార్యసాధకత్వము అవసరం ఇప్పుడు మన దేశంలో ఎక్కువ కరువైపోయిన వస్తువులే ఇవి ఈ పరిస్థితి ఎంత త్వరగా పర్దుబాటు అయితే, అంత త్వరగా దేశం నిజమైన అభివృద్ధికి అభిముఖంగా పెద్ద పెద్ద అంగలతో ప్రయాణం సాగించ గలుగుతుంది.

—:o:—

అడిస్ అబాబాలో "నైజీరియా" ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 4: "నైజీరియా నుంచి భారతదేశం" అనే ప్రదర్శనను అడిస్‌అబాబాలో ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ ప్రారంభించారు.

భారతప్రధాని నైజీరియా పేరుకన్నా 20 తాత్కాలికపత్రి పులోనూ ఎకు ఏ ప్రదర్శించేపేర్లుండవు" అని ఆయన లిఖిత సందేశంతో మాట్లాడుతూ శ్రీ నెహ్రూలు జోస్యాన్ని వ్యక్తంచారు.

ఎన్నికల సంబంధం... పరిపత్రాల ప్రచురణ

ముందుగా అధికారులకు పత్రులు సమర్పించవలసివున్న వైనం

న్యూఢిల్లీ, జనవరి 5: ఎన్నికల కరపత్రాలు పోస్టర్లు ముద్రించడానికి సంబంధించిన నిబంధనలను రాజకీయపక్షాలు పాటించేలా అభ్యర్థులు, ప్రెస్సు యాజమాన్యంపట్టేటి చర్యలుంటాయి అని ఎన్నికల సంఘం తెల్పింది.

ముద్రించినవాటిపై ముద్రణకులలోను, అడ్రసు ఉండాలి.

ఎవరు ఎవరు అప్పుడేయించగోరుతున్నారో— వారి పేరులు ముద్రణలలో ఉండాలి.— అందుకు సంబంధించిన సమర్పింపు వారితో ఉండాలనాలి.

రాష్ట్రరాజధానిలో ముద్రించిన ఎన్నికల ప్రధాన అధికారికి జిల్లాలో ఎక్కువగా ముద్రించిన జిల్లామజిస్ట్రేటుకు ముద్రణ పత్రికలు పంపాలి.

ఈ నిబంధనను అతిక్రమించినవారు చట్టాన్ననుసరించి శిక్షార్హులు.

ఎన్నికల తేదీ, సమయం జరిగే స్థలం మొదలయిన ఎన్నికల సమాచారాలు కార్యక్రమాలకు సంబంధించినవాటి విషయంలో ఈ నిబంధనలు వర్తించవు.

గ్రామీణులతో ప్రధాని సంభాషణ

నారాయణపూర్ పద సంఘటన

హైదరాబాద్, జనవరి 5: ప్రధాని ఇందిరాగాంధీ నారాయణపూర్ పద సంఘటన సందర్భంగా నిన్న మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి సంబంధించిన నిబంధనలను రాజకీయపక్షాలు పాటించేలా అభ్యర్థులు, ప్రెస్సు యాజమాన్యంపట్టేటి చర్యలుంటాయని తెల్పింది.

ముద్రించినవాటిపై ముద్రణకులలోను, అడ్రసు ఉండాలి.

ఎవరు ఎవరు అప్పుడేయించగోరుతున్నారో— వారి పేరులు ముద్రణలలో ఉండాలి.— అందుకు సంబంధించిన సమర్పింపు వారితో ఉండాలనాలి.

రాష్ట్రరాజధానిలో ముద్రించిన ఎన్నికల ప్రధాన అధికారికి జిల్లాలో ఎక్కువగా ముద్రించిన జిల్లామజిస్ట్రేటుకు ముద్రణ పత్రికలు పంపాలి.

ఈ నిబంధనను అతిక్రమించినవారు చట్టాన్ననుసరించి శిక్షార్హులు.

